నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 27 జూన్ 2024 | పేజీలు 16

# మా భూమిని కబ్జాకోరల నుండి కాపాడండి సారూ..



ఆవేదన వ్యక్తం చేస్తున్న బాధిత మహిళ

**డోన్ రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని దోర్రపల్లి కొండ ప్రాంతంలోని సర్వే నంబర్ 460లో గల తమ 4 ఎకరాల భూమిని కబ్జా కాకుండా కాపాడి న్యాయం చేయాలని పట్టణంలో ని త్రివర్ణ కాలనీకి చెందినతెలుగు మహేశ్వరి అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఆ మేరకు బుధవారం ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ తమ సోదరుని నుంచి పసుపు కుంకుమ కింద తమకు సంక్రమించిన నాలుగు ఎకరాల భూమిని కొంతమంది అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకొని అమ్మటానికి ప్రయత్నిస్తున్నారని, ,సదరు విషయం పై తాము ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించగా ఫారం 6 ఏ ద్వారా తమ పేరు మీద చేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించినప్పటికీ తీవ్ర జాప్యం జరుగుతూ వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో తమ భూమిని కబ్జా చేయాలని

మిగతా 2లో

### మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన

# బీసీ జనార్ధన్‌రెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః**

బనగానపల్లె శాసన సభ్యులు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖా మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించిన అనంతరం అధికారులు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో బాధ్యతలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లలో రహదారులు ఏ ఒక్కటి బాగుపడలేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో చేపడుతున్న రహదారులన్నింటిని వెంటనే మరమ్మత్తులు చేస్తామన్నారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వారు తెలిపారు.

### మహానంది మండలాన్ని

# వదలని చిరుత

- తెల్లవారు జామున గోశాల వద్ద సంచారం
- భయాందోళనలో భక్తులు
- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న అటవీశాఖ అధికారులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** నల్లమల అటవీ ప్రాంతాన్ని అనుకొని ఉన్న గ్రామాలను, మహానంది క్షేత్రాన్ని చిరుతపులి వదలకుండా సంచరిస్తూ ప్రజలను, భక్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. బుధవారం తెల్లవారు జామున మహానంది క్షేత్రంలోని గోశాల వద్ద సంచరిస్తూ అక్కడే పడుకొని గోమాతలను భయభ్రాంతులకు గురి చేసింది. చిరుతపులి సంచారంపై భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సుదూర ప్రాంతాల

మిగతా 2లో



పాదముద్రలు సేకరిస్తున్న అటవీ అధికారులు



మహానందిలోని గోశాల వద్ద సిసి కెమెరాలలో చిరుతపులి



పచ్చర్ల గ్రామం వద్ద రాస్తారోకో చేస్తున్న ప్రజలు

### సీక్యాంపు రైతు బజారును

# ఇన్‌ఛార్జి కలెక్టర్ తనిఖీ



తనిఖీ చేసి సూచనలు చేస్తున్న ఇంఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని సీక్యాంపు రైతు బజార్ ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్, ఇన్‌చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు బజార్ ప్రాంతాన్ని పూర్తిగా పరిశీలించారు. రైతు బజార్ ప్రాంతంలోని చెత్త, చెదారంపై అధికారులపై ఆగ్రహం చెందారు. పేరుకపోఓయిన చెత్తకుప్పలను వెంటనే క్లీన్ చేయించాలన్నారు. అక్కడి నుంచి మున్సిపల్ అధికారుల కు ఫోన్ చేసి మాట్లాడారు. తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలనారు..చెత్త వేసే వ్యాపారులపై దృష్టి సారించి వారి లైసెన్స్‌ను రద్దు చేయాలనారు. భవిష్యత్తులో ఇలాగే వ్యవహరిస్తే

మిగతా 2లో

# "క్యాష్" శేఖర్

వార్త 8లో

### గ్రామ పంచాయతీల బలోపేతమే

# లక్ష్యంగా పని చేయాలి

వార్త 8లో

### కస్తూరిబాలో సీట్లు లేక

# బాలికల అగచాట్లు

- కస్తూరిబా పాఠశాలలో అదనపు సీట్లు కేటాయించండి
- తెదేపా పాలనలో గురుకుల,కస్తూరిబా,మోడల్ స్కూల్‌లకు పెరుగుతున్న డిమాండ్
- బాలికలను ప్రభుత్వ హాస్టల్‌లో ఉంచడానికి మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు
- కస్తూరిబాలో తరగతికి రెండు సెక్షన్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్
- ప్రైవేటు కంటే ప్రభుత్వ పాఠశాలలకు పెరుగుతున్న డిమాండ్
- ఎమ్మెల్యే, ఎంపిల సిఫార్సులకు తట్టుకోలేకపోతున్న జిల్లా విద్యాధికారులు

6లో

# గుణాత్మకమైన విద్యను విద్యార్థులకు బోధించాలి

- పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించండి
- రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎండి.ఫరూక్



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

2లో

సూర్య

గురువారం | 27 జూన్ 2024

## మా భూమిని కబ్జాకోరల నుండి కాపాడండి సారూ..

(మొదటి పేజీ తరువాయి)

చూస్తున్నారని ఇప్పటికైనా అధికారు లు స్పందించి తమ భూమిని తమ పేరు మీద ఆన్లైన్లో నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితురాలు వేడుకున్నారు.

## సీక్యాంపు రైతు బజారును ఇన్‌ఛార్జీ కలెక్టర్ తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)



చర్యలు తీసుకోవాలని వస్తుందని హెచ్చరించారు. మార్కట్‌యార్డు ఏడీ నారాయణమూర్తి చిత్తూరు జిల్లా నుంచి ఒక వారంలో 8టన్నుల టమోటాలు దిగుమతి చేస్తున్నట్లు త ఎలిపారు. కర్నూలు జిల్లాలో అతిపెద్ద రైతు బజార్ సీ క్యాంపు రైతు బజార్ అన్నారు. తక్కెడలు మార్చినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామన్నారు. రైతు బజారులో రైతులు విక్రయిస్తున్న టమోటా, ఉల్లి తదితర కూరగాయల ధరలను ఇన్‌చార్జి కలెక్టర్ విక్రయదారులను అడిగి తెలుసు కున్నారు. రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన ధరల పట్టిక ప్రకారమే విక్రయిస్తున్నారు లేక అధిక ధరలకు విక్రయిస్తున్నారా అని ప్రజలను అడిగారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ పర్యవేక్షణ అధికారి హరీష్‌కుమార్, సూపరింటెండెంట్ సుజాత, హార్టికల్చర్ శివకుమార్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 28వ తేదీ (శుక్రవారం) ఉదయం 11 గంటలకు ఎమ్మిగనూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి బుధవారం తెలిపారు. జరుగు సమావేశానికి కౌన్సిల్ సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

## యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలి – సి.ఐ సుబ్బారావు




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** యువత సమాజానికి ఆదర్శంగా నిలవాలని బనగానపల్లె సి.ఐ గంటా సుబ్బారావు పిలుపునిచ్చారు. బుధవారంనాడు బనగానపల్లె పట్టణంలో అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బనగానపల్లె సి.ఐ గంటా సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశా ల విద్యార్థులు మాదక ద్రవ్యాలు వాడకం వల్ల కలిగే అనార్థలపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ బనగానపల్లె పోలీసు స్టేషన్ నుండి ఆస్థానం పొట్టిశ్రీరాములు సెంటర్‌ను నవాబు సర్కిల్ వరకు చేరుకున్నారు.బనగానపల్లె పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మహానంది మండలాన్ని వదలని చిరుత

(మొదటి పేజీ తరువాయి)

నుంచి తరలి వచ్చిన భక్తులు మహానంది క్షేత్రంలోని స్వామి, అమ్మ వార్లను ప్రశాంతంగా దర్శించుకోలేకపోతున్నారు. మహానంది క్షేత్రం లోని మైక్ ద్వారా చిరుతపులి సంచారంపై అనౌన్స్‌మెంట్ చేస్తుండటంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నల్లమల అడవిని అనుకొని ఉన్న మహానంది, ఎంసి ఫారం, గాజులపల్లె ఆర్ఎస్, గాజులపల్లె, ఆంజనేయ కొట్టాల, చలమ, పచ్చర్ల, బసవాపురం గ్రామాల ప్రజలు రాత్రిళ్ళు నిద్రలేకుండా కాపలా కాస్తూ ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. పచ్చర్ల గ్రామంలో మహిళను చిరుతపులి చంపిన విషయంలో అటవీ అధికారులు పరిశీలనలు చేశారు. మహానంది పరిసర ప్రాంతాల్లో అధికారులు పరిశీలనలు చేసి వాటి పాదముద్రల సేకరణ మాత్రమే చేస్తున్నారు తప్ప చిరుతను అడవిలోకి పారద్రోలేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తమదైన శైలిలో విమర్శిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో అటవీ అధికారులు చెలగాటం ఆడుతున్నారని, ఇటీవల కాలంలో ఎలుగుబంటి, ఇప్పుడు చిరుతపులి గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వన్యప్రాణులు, క్రూర మృగాల సంచారంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**పచ్చర్ల గ్రామ ప్రజల రాస్తారోకో :** నంద్యాల గిద్దలూరు రహదారిలోని పచ్చర్ల గ్రామం వద్ద ప్రజలు ఆందోళన చేపట్టారు. నిన్న చిరుతపులి దాడిలో మహిళ మృతి చెందగా ప్రజలకు రక్షణ కల్పించాలని వారు రాస్తారోకో చేపట్టారు. దాదాపు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించి వారు ఆందోళన చేశారు. అడవిని నమ్ముకొని కొన్ని ఏళ్ళుగా జీవనం సాగిస్తున్నామని, ఇంత వరకు ఎన్నడు లేని విధంగా క్రూర మృగం దాడిలో మహిళ మృతి చెందడం బాధాకరంగా ఉందని, వాటి నుంచి రక్షణకు అటవీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు ఆందోళన చేపట్టారు. జీవనోపాధి కోసం ఇక్కడ జీవనం సాగిస్తున్నామని ఈ గ్రామం విడిస్తే మేము జీవనోపాధి కోల్పోతామని, ఇప్పటికే కొందరు గ్రామం వదలి వెళ్తున్నారని వారు ఆందోళన చేశారు. వెంటనే ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.

**అడవిలోకి ఎవరూ వెళ్ళరాదు :** జీవనోపాధి పేరుతో అడవిలోకి ఎవరూ వెళ్ళరాదని, వన్యప్రాణులు, క్రూరమృగాలు తిరుగుతున్న దృష్ట్యా అడవిలో ఎవరూ సంచరించరాదని అటవీ అధికారులు తెలిపారు. డిఎఫ్ఓ ఆదేశాల మేరకు నల్లమల అడవిలోకి నిషేదించబడిందని గ్రామాల్లో అటవీ అధికారులు ప్రజలకు తెలిపారు.

# గుణాత్మకమైన విద్యను విద్యార్థులకు బోధించాలి



విద్యార్థినులకు బ్యాగ్‌లను పంపిణీ చేస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు అధ్యక్షత వహించగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడంతో పాటు మౌళిక వసతులపై దృష్టి సారించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో కూడిన ఫర్నిచర్‌తో పాటు ప్రభుత్వం పాఠ్య పుస్తకాలు, స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ చేస్తుందన్నారు. తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పటి నుంచి పాఠశాల వసతులపై చేసిన కృషిని మంత్రి వివరించారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో అదనపు గదులు, వసతులను మెరుగుపరచడం తదితర అంశాలపై డీఈఓ ప్రతిపాదించిన అంశాలను పరిగణలోకి తీసుకుని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పాఠశాలల అవసరాలు, సమస్యలు తన దృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తెచ్చి మరింత అభివృద్ధికి తోడ్పడతానని మంత్రి వివరించారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా విద్యాభ్యాసాన్ని అందించాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలల్లో మౌళిక వసతులతో కూడిన సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహార పదార్థాల సరఫరాలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని హె చ్ఎంను ఆదేశించారు. విద్యా బోధనకు అవసరమయ్యే పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు ఇతర పరికరాలను స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ ద్వారా విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు పండుగ వాతావరణంలో పంపిణీ చేయాలని కలెక్టర్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలికల పాఠశాల, కేజీబీవీ జనరల్, కేజీబీవీ మైనారిటీ, చిన్మయ పాఠశాలల విద్యార్థులకు మంత్రి, కలెక్టర్ కిట్స్ పంపిణీ చేశారు విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఆర్డీవో మల్లికార్జునరెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్, డీఈఓ సుధాకర్‌రెడ్డి, ఏఎంఓ లలితకుమారి, నంద్యాల ఎంఈఓ బ్రహ్మం, పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కస్తూరిబాలో సీట్లులేక బాలికల అగచాట్లు..

**ఆలూరు,మేజర్ న్యూస్:** గత ప్రభుత్వంలో గురుకులం, కస్తూరిబా,మోడల్ స్కూల్‌లలో విద్యార్థులను చేర్చడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేసేవారు.అయితే ప్రస్థుతం గురుకలం, కస్తూరిభా, మోడల్ పాఠశాల లో తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడానికి ఆశక్తి చూపుతున్నారు. జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాల లో ఎన్నికలకు ముందే ప్రవేశ పరిక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారు.అయితే పాఠశాలలు తెరచిన తర్వాత ఒకరిద్దరు పిల్లలు తల్లిదండ్రులను విడిచి ఉండలేక ఇంటికి వెలితే వారి స్థానంలో కూడా మళ్లీ ప్రవేశ పరిక్షలు నిర్వహించి ఎంపిక చేస్తున్నారు.ఇది ఇలా ఉండగా బాలికల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా మండలానికి ఒక కస్తూరిభా పాఠశాలను ఏర్పాటు చేసి అందులో ఇంటర్ వరకు బాలిక లకు ఉచితంగా గురకులంతో సమానంగా విద్యనందించే ఏర్పాట్లు చేశారు.అయితే గతంలో కస్తూరిభాలో బాలికలను వదలడానికి పేరెంట్స్ అంతగా ఆశక్తి చూపేవారు కాదు. అయితే గత రెండేళ్లుగా కస్తూరిభాలో సీటు రావడానికి బాలికల తల్లిదండ్రులు నానా అగచాట్లు పడుతున్నారు. ఇందులోలాటరి పద్దతిలో కులాల వారిగా సీట్లు భర్తీ చేస్తున్నారు.అలాగే ఉపాధ్యాయులు కూడా మహిళలే ఉండడంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుకంటే



ఆలూరు కస్తూరిభా గాంధి పాఠశాల

పిల్లల భద్రత కోసం కస్తూరిభా పాఠశాలల వైపే మక్కువ చూపుతున్నారు.అయితే గతంలో ప్రభుత్వం కస్తూరిభా పాఠశాలలను ఆయా గ్రామాల్లో వలసపోయిన వారి పిల్లల కోసంలేక తల్లి,తండ్రి కోల్పోయిన బాలికల కోసం ఏర్పాటు చేశారు.అలాగే బడి వదలి ఇంటిదగ్గరున్న బాలికలను మళ్లీ బడిలో ఉంచాలనే ఉద్దేశంతో పాఠశాలలను ఏర్పాటు చేశారు.కాని అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రతి తరగతికి కేవలం 40 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారు. అయితే ప్రస్థుతం చదవడానికి ఆశక్తి చూపుతున్న బాలికల శాతం ఎక్కువ కావడంతో జిల్లా విద్యాధికారులు తలలు పట్టుకుంటున్నారు. సీట్లు అన్ని భర్తీ చేసినా ఎంఎల్ఏ,ఎంపిల సిఫార్సులకు సమాధానం చెప్పుకోలేక ఫోన్‌లు ఎత్తకుండా ఉండిపోతున్నారు. గురుకులంలో మాదిరిగా కస్తూరిభాలో కూడా ప్రతి తరగతికి రెండు సెక్షన్‌లు ఏర్పాటు చేస్తే ఒక్కో తరగతిలో 80 నుండి 100 మంది దాక బాలికలకు అవకాశం కల్పించవచ్చని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.అలా చేయాలంటే ప్రభుత్వంపై అదనంగా రెండింతల భారం పడుతుంది. అయితే ప్రజలు తమ పిల్లలకు ఉచిత విద్య అందిస్తే చాలని సంక్షేమ పతకాలు తమకు అవసరం లేదని చెబుతున్నారు. విద్య,వైద్యం రెండు పూర్తిగా ఉచితంగా అందిస్తే ప్రతి ఇళ్లు అనందంగా ఉంటుందని ప్రజలన నమ్మకం.అయితే టిడిపి ప్రభుత్వం ఇంట్లో చదువుతన్న ప్రతి విద్యార్థికికి అమ్మకు వందనం పేరుతో నగదు జమచేస్తామని హామీ ఇచ్చారు. కావున ప్రైవేటు పాఠశాలలో చేర్పించుకోండని అధికారులు చెబుతున్నా ప్రైవేటు పాఠశాలలో హాస్టల్‌తోపాటు విద్యకు దాదాపు 80 నుండి లక్ష దాక కర్చు చేయాలని అందునా ప్రైవేటు పాఠశాలలు తమ గ్రామానికి యాబై నుండి వంద కిలోమీటర్ల దూరంలో ఉండడంతో ఏమైనా పిల్లలకు ఆపదలు వస్తే వెంటనే వెళ్లలేమని అందుకే మండల కేంద్రంలో ఉన్న కస్తూరిభా, గురుకుల,మోడల్ పాఠశాలలపై మక్కువ చూపుతున్నారు.

**మోడల్ స్కూల్‌లో 6వ నుండి బాలికలకు హాస్టల్ వసతి కల్పించాలి.. :** ప్రభుత్వం ప్రతి మండలానికి ఆదర్శంగా ఉండే ఇంగ్లీషు మీడియంతో ఒక పాఠశాలను ఏర్పాటు చేయాలని భావించి మోడల్‌స్కూల్‌లు ఏర్పాటు చేశారు. అయితే స్కూల్‌లు ఏర్పాటుకు ముందు బాల,బాలికలకు హాస్టల్ వసతి ఉంటుందని భావించినా చివరకు బాలికలకు మాత్రమే హాస్టల్ వసతి ఏర్పాటు చేశారు.అయితే అందులో తిరకాసు పెట్టి కేవ లం 9వతరగతి నుండి మాత్రమే హాస్టల్ వసతి కల్పించారు.దీంతో చాలా మంది 6 నుండి 8వతరగతి చదివే బాలికలు రోజూ తమ గ్రామం నుండి మండల కేంద్రాలకు రావడానికి అగచాట్లు పడుతున్నారు. ఆలూరు నియోజకవర్గంలో హాలహర్వి మండలంలో మోడల్‌స్కూల్ ఏర్పాటు చేయకపోవడంతో అక్కడి బాలికలు దాదాపు 40 నుండి 50 కి.మీ దూరంలో ఉన్న ఆలూరుకు చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. కావున బాలికలకు 6వ తరగతి నుండి హాస్టల్ వసతి ఏర్పాటు చేస్తే బాలికలకు ప్రభుత్వం భద్రత కల్పించినట్లు అవుతుందని తల్లిదండ్రులు కోరుతున్నారు. కావున అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం ఈదిశగా అడుగులు వేస్తుందని ఆశిస్తూ కస్తూరిభాలో అదనపు సీట్లు కేటాయించి బాలికలను విద్యకు దగ్గర చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# పేరును మార్చడం హర్షణీయం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడాన్ని స్వాగతిస్తూ బుధవారం నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, నగర పార్టీ అధ్యక్షుడు నాగరాజుయాదవ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర మైనార్టీ సెల్‌ప్రధాన కార్యదర్శి బషీర్, పార్లమెంటు ఎస్సీ సెల్ అధ్యక్షుడు థరూర్‌జేమ్స్ మాట్లాడారు. హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు వల్ల ఇప్పటి వరకు చదువుకొని సర్టిఫికెట్లు పొందిన వారు ఇబ్బందులు పడతారని, అనేకమంది ప్రభుత్వం దృష్టికి తీసుకెళేల ప్రయత్నం చేసినప్పటికీ వైసీపీ ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించి ఎన్టీఆర్ పేరును తొలగిచిందన్నారు. జగన్‌రెడ్డి ఒక అవకాశం ఇవ్వండని ప్రజలను వేడుకోవడంతో మంచి చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే మంచి కంటే చెడు ఎక్కువ చేసి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రతిపక్ష హోదా కూడా పార్టీకి రాలేని స్థితికి దిగజారింద అన్నారు. కళాశాల మారడం వల్ల సాంకేతికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న కారణంగా టీడీపీ ప్రభుత్వం ఆ చట్టానిన సవరిస్తూ స్వర్గీయ నందమూర్తి తారకరామరావు ప్రజలకు చసిన సేవలకు గుర్తింపుగా యూనివర్సిటీకి ఆయన పేరును పునఃనామకరణం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలవెంకటేశ్వరరెడ్డి, ఆదామ్, భాస్కర్ పాల్గొన్నారు.




## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గాజులపల్లె రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం వారు తెలిపిన వివరాల మేరకు ఆర్ఎస్ గ్రామానికి చెందిన ఏసుదాసు (58) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని గాజులపల్లె నుంచి రైల్వేస్టేషన్‌కు పోయే దారిలో ఈ వ్యక్తి గాయపడి ఉండగా కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొన్నదా, ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టామన్నారు. నంద్యాల రూరల్ సీఐ శివకుమార్‌రెడ్డి, మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్‌లు ఘనట స్థలాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



అనుమానాస్పదంగా మృతి చెందిన ఏసుదాసు

# ఉల్లి, టమోటా సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు

## – జిల్లా ఇన్‌ఛార్జీ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఉల్లి, టమోటాలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో టమోటా, ఉల్లి ధరల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉల్లి, టమోటాలను సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు గాను టమోటాలను చిత్తూరు నుంచి తెప్పించుకొని నోలాస్–నోగెయిన్‌కింద రైతు బజార్లతో అమ్మడంతోపాటు ఉల్లిని కూడా మహారాష్ట్ర నుంచి అవసరం బట్టి తెప్పించి అమ్మడం జరుగుతుందన్నారు. మన జిల్లాలోని రైతులు ఉల్లి, టమోటాలను వేయడం ద్వారా ఇంకా తక్కువ ధరకు అమ్మే అవకాశం



మాట్లాడుతున్న నారపురెడ్డి మౌర్య

ఉంటుందన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకోవడంతోపాటు ఒకవేళ ధరలు పెరిగినా కూడా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, డీఎస్ఓ మూర్తి, ఏపీఎంఐపీ పీడీ ఉమాదేవి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, రైతు బజార్ల ఎస్టేట్ అధికారులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వదులుకో.. నీ భవిష్యత్ మలుచుకో : సిఐ



**కోడుమూరు,మేజర్న్యూస్:** ప్రస్తుత సమాజంలో యువత మత్తుపదార్థల మత్తులో భవిశ్యత్ నాశనం చేసుకొంటుందని యస్ఐ మన్సూరుద్దీన్ అన్నారు. అంతరర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాలను పురష్కరించుకొని బుదవారం విద్యార్థులతో కోట్ల సర్కిల్ నుండు ఎమ్మిగనూరు సర్కిల్ వరకు పెద్దెత్తున ర్యాలి నిర్వహించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్,పోలీసుల ఆద్వర్యంలో జరిగిన ర్యాలిలో యువత మేలుకో – భవిశ్యత్ మలుచుకో, మత్తువద్దు – సమాజం ముద్దు వంటి ప్లేకార్డులతో,బ్యానర్ లతో నినాదాలు చేశారు. ఎమ్మిగనూరు సర్కిల్ లో సిఐ మన్సూరుద్దీన్ మట్లాడుతూ విద్యర్థులకు అలవాట్లతో విద్యను అభ్యసింది సమాజ హితం కోరే విదంగా తమ భవిశ్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. మద్యం,మాదకద్రవ్యాల మత్తులోపడి సమాజంలో చీడపురుగులుగా ఎదగరాదన్నారు. మన ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుకుందామన్నారు. ఎక్కడైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిసినవారు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎస్ ఐ బాల నర్సింహులు, గుడూరు,బెల్ గల్ ఎస్ఐ లతోపాటు సెబ్ అదికార్లు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం చంద్రబాబు

# కాపులకు సముచిత స్థానం కల్పించారు



సమావేశంలో మాట్లాడుతునున అప్పా వేణుగోపాల్‌రాయల్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కాపులకు సముచిత స్థానం కల్పించారని టీడీపీ నాయకులు, బోడబండ పక్కీప్ప స్వామి ఆలయ ధర్మకర్త అప్పా వేణుగోపాల్‌రాయల్ అన్నారు. బుధవారం ఉప్పర్లపల్లిలో అప్పా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. అలాగే సీఎం తర్వాత సీఎం లాంటి డిప్యూటీ సీఎంను కాపు సామాజిక వర్గానికి చెందిన పవన్‌కళ్యాణ్‌కు ఇవ్వడంతోపాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సీఎం నారా చంద్రబాబునాయుడుతోపాటు సమానంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో కూడా పెట్టాలని సీఎం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పత్తికొండ నియోజకవర్గంలో శాసనసభ్యుడు కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంగా జరుగుతాయని తెలిపారు. జూలై 1వతేదీన పెంచిన ఫించన్లు లబ్ధిదారులకు ఇచ్చే కార్యక్రమాన్ని ఒక పండుగ చేసేందుకు సచివాలయానికుఇ తమ సొంత డబ్బులతో రంగులు వేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ కార్యకర్తలు, నాయకులు నీలా మనోహర్, ఎలమంచిలి సుంకప్ప పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో

## పండ్ల తోటల పెంపకంపై రైతులకు అవగాహన కల్పించాలి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ఉన్న రైతులకు ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పండ్ల తోటల పెంపకాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో జవహర్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రైతుల పొలాల గేట్లపై రహదారులకు ఇరువైపుల మొక్కలను పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో పాఠశాల ఆవరణంలో బంజరు భూముల్లో ఫీల్డ్ ప్లాంటేషన్‌ను ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపాలన్నారు. మండలానికి 150 ఎకరాల్లో ప్లాంటేషన్‌కు టార్గెట్‌గా ఉందన్నారు. ఐటిడిఏ క్రింద చెంచులకు ఉపయోగపడే పనులను చేపట్టాలన్నారు. ప్రతి కూలికి పనులు ఉండేలా ప్రతిపాదనలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం రైతులకు ఉపయోగ పడే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌జిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేను బడికి పోతా



విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గడివేముల, మేజర్‌న్యూస్ :** 'నేను బడికి పోతా" కార్యక్రమంలో భాగంగా, బుధవారం నాడు బూజునూరు గ్రామంలో జిందాల్ సిబ్బంది విజయలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నందున, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతరం గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సీజన్ వ్యాధులపై జిందాల్ సిబ్బంది విజయలక్ష్మి విద్యార్థినీ, విద్యార్థులకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చేతులను సబ్బులతో శుభ్రంగా కడుక్కోవాలని మనం ఉండే పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా ఉంచుకోవాలని, నివసించే ఇళ్ళ ముందు మురికి నీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 03791–నంద్యాల ప్రధాన శాఖ

నంద్యాల జిల్లా. ubin0803791@unionbankofindia.bank. ఫోన్ నెం. 08514-248925

Ref: 03791/PN-2/2024 తేదీ: 24.06.2024, ప్రదేశము:నంద్యాల

స్వాధీనత ప్రకటన {సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1)} (స్థిరాస్తి నిమిత్తం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ మునుపటి ఆంధ్రాబ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 02-03-2024 తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం రూ. 4,17,304.49 (నాలుగు లక్షల పదిహేడువేల మూడు వందల నాలుగు రూపాయల నలభై తొమ్మిది పైసలు) చెల్లించ వల్సిందిగా

దరఖాస్తుదారు: శ్రీ పి వి ఆర్ కె అంజనేయ గుప్త తండ్రి పేరు : శ్రీ పి వి కోటేశ్వర రావు, ఇంటి నెం. 22-131ఎ, కోట వీధి, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 518501.

కో–ఆబ్లిగ్యాంట్: శ్రీ పి. వెంకట కోటేశ్వర రావు తండ్రి పేరు : పి.రంగయ్య, ఇంటి నెం. 22-131ఎ, కోట వీధి, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 518501.

కో–ఆబ్లిగ్యాంట్: శ్రీ పి. రంగయ్య తండ్రి పేరు : క్రిష్ణయ్య, ఇంటి నెం. 22-131ఎ, కోట వీధి, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 518501.

శ్రీ పి.రంగయ్య చట్టబద్ధ వారసులు: శ్రీమతి పి. రామలింగమ్మ (భార్య) భర్త పేరు: శ్రీ పి. రంగయ్య, ఇంటి నెం. 22-131ఎ, కోట వీధి, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 518501.

శ్రీ పి.రంగయ్య చట్టబద్ధ వారసులు: శ్రీ పి. వెంకట కోటేశ్వర రావు (కుమారుడు) తండ్రి పేరు: శ్రీ పి. రంగయ్య, ఇంటి నెం. 22-131ఎ, కోట వీధి, నంద్యాల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ - 518501 లను కోరారు.

రుణగ్రహీత సదరుమొత్తం వెనుకకు చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్8తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న ఆస్తిని దిగువ సంతకం దారు 24-06-2024 వ తేదీన స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా రుణగ్రహీతలకు నోటీసు ద్వారా ప్రజానీకానికి సాధారణంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా రుణ గ్రహీతల నుండి బకాయి ఉన్న మొత్తం 02-03-2024 నాటికి రూ. 4,17,304.49 (నాలుగు లక్షల పదిహేడువేల మూడు వందల నాలుగు రూపాయల నలభైతొమ్మిది పైసలు), మరియు దానిపైన వడ్డీ రాబట్టుకొనుట కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హక్కుకు లోబడి ఉంటాయని రుణ గ్రహీతలను ప్రత్యేకించి, ప్రజానీకాన్ని సాధారణంగా ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(8)లోని ఏర్పాట్లను గమనించ వలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరాలు:** నంద్యాల జిల్లా, నంద్యాల సబ్–రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల మునిసిపల్ హద్దులలో, వీధి నెం. 21, సర్వే నెం.1874, కొత్త డోర్ నెం. 21/383, పాత డోర్ నెం. 21/21, వద్ద 629.30 చ.అ. ప్లింత్ ఏరియాతో సైట్ విస్తీర్ణం 92.47 చ.గజాలు కలిగి పి.రంగయ్య పేరిట ఉన్న నివాస భూమి మరియు భవనం యావత్తు. సర్వే నెం.1874, ఇంటి నెం. 21/21(పాత), 21/383 (కొత్త), విస్తీర్ణం: 629.30 చ.అ. హద్దులు: తూర్పు: రాస్తా, వరండా & సుబ్బలక్ష్మమ్మ ఇల్లు; పశ్చిమం: వరపాకు మరియు కేవమ్మ ఇల్లు; ఉత్తరం: రామారావు ఇల్లు, దక్షిణం: రాస్తా.

తేదీ:24-06-2024, ప్రదేశము:నంద్యాల అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సూర్య

గురువారం | 27 జూన్ 2024

## ప్రధానమంత్రి మోదీని కలిసిన కర్నూలు ఎంపీ

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. పార్ల మెంటు సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న కర్నూలు ఎంపీ కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు ఇతర టీడీపీ నాయకులతో కలిసి ప్రధానమంత్రి కార్యాలయం లో మోదీని కలిసి కురుబ సామాజిక వర్గానికి చెందిన కండువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధితోపాటు కర్నూలు అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు.


ప్రధానితో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు

## న్యాయవాదులు ఒత్తిడిని జయించాలి


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** న్యాయవాదులు ఒత్తిడిని జయిస్తే విజయం వరిస్తుందని ఓమ్ని హాస్పిటల్ గుండెవ్యాధి నిపుణులు డాక్టర్ ఇందుప్రకాష్‌రెడ్డి, సీతారాం అన్నారు. బుధవారం జిల్లా కోర్టులో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు న్యాయవాదులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రతిరోజూ తప్పకుండా వాకింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రిష్ణమూర్తి, రవికాంత్‌ప్రసాద్, న్యాయవాదులు రాజేస్, జగదీష్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పథకాలను పునరుద్ధరించాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని జిల్లా కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ కమిటీ చైర్మన్ అనంతరత్నంమాదిగ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన 27సంక్షేమ పథకాలను రద్దు చేసిందని, ప్రస్తుతం ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను పునరుద్ధరిచంఆనలి కోరారు. అర్హులకు రుణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు లాజరస్, బజారన్న, షేక్‌ఖాజాహుసేన్, ఎజాద్‌అమ్మద్, జాన్, సదానందం పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అనంతరత్నం మాదిగ

## వైసీపీ నాయకులు మధుసుదన్ బిజెపిలో చేరిక


మధుసూదన్‌కు బిజెపి కండువా వేస్తున్న ఎమ్మెల్యే

**ఆదోని, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమరావతి నగర్‌లోని వైసీపీ కౌన్సిలర్ 37వ వార్డు లలితమ్మ భర్త వెళ్లాల మధుసూదన్ ఎమ్మెల్యే పార్థసారధి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా మధుసుదన్ మాట్లాడుతూ, ఆదోని అభివృద్ధి కొరకు ముందుకొచ్చిన ఎమ్మెల్యే పార్థసారధి సారధ్యాన్ని మెచ్చి భారతీయ జనతాపార్టీ సిద్దంతాలు నచ్చి పార్టీలో చేరారన్నారు. ఎమ్మెల్యే చొరవతో ప్రజలకు సేవ చేస్తానన్నారు. అనంతరం ఆయనకు ఎమ్మెల్యే బిజెపి కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ, ఆదోని అసెంబ్లీ కో- కన్వీనర్ నాగరాజు గౌడ్, ఉపేంద్ర కుమార్, దేశాయి చంద్రన్న, సాయికుమార్, వడ్డే శ్రీనివాసులు, మహాదేవ్, ఉరుకుందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య పనులు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టినట్లు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ తెలిపారు. బుధవారం నగరంలోని చిన్నమార్కెట్, చిన్నఅమ్మవారిశాల, కాలికమ్మగుడి తదితర ప్రాంతలల్లో పారిశుధ్య పనులు, అలాగే బుధవారపేటలో పూడికతీతల పనులు కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడే స్థానికులతో మాట్లాడి, శానిటేషన్ పనులపై ఆరా తీశారు. ప్రజలకు అవగాహన కల్పించారు. పారిశుధ్య పనుల్లో జాప్యం జరుగకుండా, సక్రమంగా నిర్వహించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. చెత్తకుప్పలు ఎక్కడైనా ఉంటే వెంటనే తొలగించాలని, సీజనల్ వ్యాధుల నివారణకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు రమేష్, జిలానీ పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న దృశ్యం

# మాదక ద్రవ్యాలు మానవాళికి మహా ముప్పు : డీఎస్పీ

### – పోలీసు శాఖ ఆధ్వర్యంలో

### ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరే క దినోత్సవం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాల వాడకం మానవాళికి మహా ముప్పు అని, వాటిని వినియోగించడం వల్ల నైతిక, సామాజిక సమస్యలు తలెత్తడంతో పాటు శాంతిభద్రతలకు భంగం కలిగి ప్రమాదం ఉందని, జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు నాగభూషణ్, లక్ష్మినారాయణ, కమీషనర్ హరిప్రసాద్‌లు అన్నారు. బుధవారం ప్రపంచ మాదక ద్రవ్యాల దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి మాదక ద్రవ్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దాదాపు 100 విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి గౌడ్‌సెంటర్‌లో మానహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకం మానవశరీరానికి తీరని ముప్పు అని అన్నారు. మాదక ద్రవ్యాలను వినియోగించి బంగారు లాంటి భవిషత్‌ను, కుటుంబాలనునాశనం చేసుకోవద్దని అన్నారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారులాంటి భవిషత్‌ను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని , తల్లిదండ్రుల తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తు మాదక ద్రవ్యాల వాడకం జరుగకుండా చూడాలన్నారు. నేటి యువతకు మాదక ద్రవ్యాల వాడకం ఫ్యాషన్‌గా మారిందని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉజ్వల భవిషత్‌కు బాటలు వేసుకొని కన్నవారికి, ఉన్న ఊరికి పేరు ప్రతిష్టతలు తేవాలన్నారు. మాదక ద్రవ్యాలను విక్రియించిన, రవాణ చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండి వాటి వాడకాన్ని నిషేధించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సెబ్ సిఐ, ఎస్ఐ వెంకటనారాయణ, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న డిఎస్పీ శ్రీనివాసరావు

### అద్భుత ఫలితాలు సాధించిన

# రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలు


రాజేశ్వరి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఇంప్రూమెంట్ ఫలితాల్లో రవీంద్ర, శ్రీకృష్ణ జూనియర్ కళాశాలలు అద్భుత ఫలితాలు సాధించాయి. జూనియర్ ఎంపీసీ విభాగంలో రాజేశ్వరి(467), చరిత(464), నేహాసుమయ(464), షేక్‌రుక్సానాబీ(463), బి.ఉషారాణి(435), బి.వెన్నెల(432), అర్షియాసుల్తానా(431), కె.శిరీష(431) మార్కులు సాధించి కళాశాలల టాపర్లుగా నిలిచారు. ఈ అద్భుత ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని రవీంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ జి.పుల్లయ్య, చైర్మన్ జీవీఎం మోహన్‌కుమార్, కళాశాల సమన వ్యయకర్త సురేంద్రరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసాద్‌రెడ్డి అభినందించారు. అద్భుత ప్రతిభ కనబరచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.


ఉషారాణి

## గంజాయి, డ్రగ్స్‌లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో విద్యార్థులు గంజాయి,డ్రగ్స్‌లకు దూరంగా ఉండాలని లేకపోతే అవి జీవితాలను నాశనం చేస్తాయని ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు,సెబ్ సి.ఐ సోమశేఖర్‌లు అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి,మోడల్ కాలేజి,డిగ్రీ కాలేజి విద్యార్థులకు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.మాదక ద్రవ్యాలకు,గంజాయి,డ్రగ్స్‌లకు విద్యార్థులకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని అన్నారు.అలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియచేయాలని అన్నారు.డ్రగ్స్,గంజాయి లాంటిమత్తు పదార్థాలు సేవించడం ద్వారా వారు అనారోగ్యానికి గురవుతారని ప్రాణాలు కోల్పోతారని మత్తులో విచక్షణ కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.కావున విద్యార్థి,విద్యార్థిణులు గంజాయి,డ్రగ్స్‌లకు దూరంగా ఉండాలని వారు కోరారు.కార్యక్రమంలో ఎస్సైలు నరేంద్ర,పెద్దయ్యనాయుడు,కాలేజి అద్యాపకులు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సి.ఐలు వెంకటేశ్వర్లు, సోమశంకర్

## విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడివేములలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో ఎంఈవోలు మేరీ సునీత, విమల వసుంధర దేవి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయులందరూ విద్యార్థుల ప్రగతికి దోహదపడాలని మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందేటట్టు చూడాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో నిజాం ఇన్సిట్యూట్ నుంచి ఫిజియోథెరపీ డాక్టర్లు పాల్గొన్నారు. ఫిజియోథెరపీ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మరియు వివిధ రకాలైన ఎక్సర్‌సైజులను సూచించారు. సమావేశంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎపిపిఆర్ఎంఇఎ తాలూకా అధ్యక్ష,కార్యదర్శి ఎన్నిక



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోషియేషన్ తాలుకా కమిటిని బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో జరిగిన కార్య క్రమానికి ఎన్నికల అధికారిగా పి గంగరాజు హాజరయ్యారు. కోడుమూరు మండల ఇంజనీర్ పి గంగరాజు ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోషియేషన్ కోడుమూరు తాలుకా అధ్యక్షులుగా జి. కృష్ణారెడ్డి,తాలుకా కార్యదర్శి గా జి కృష్ణమోహన్ లను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె మహమ్మద్ రఫీక్,సహాయ కార్యదర్శిగా ఎంయస్ మహభూబ్ బాష, కౌన్సిల్ మెంబర్లుగా యన్ జగన్మోహన్ రెడ్డి,కె శ్రీనివాసులు,కో ఆప్చన్ మెంబర్లుగా జె ఏసయ్య,ఎ అరవింద్ లను కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన జి కృష్ణారెడ్డి,జి కృష్ణమోహన్ లకు శుభాకాంక్షలు తెలిపారు. తాలుకా నూతన కమిటిని పూలమాలలతో సన్మానించారు. తాలుకా అధ్యక్ష,కార్యదర్శి జి కృష్ణారెడ్డి, జి కృష్ణమోహన్ లు మాట్లా డుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముకానీయకుండా పనిచేస్తా మన్నారు. ఎంప్లాయిస్ సమస్యలపై పోరాడుతామని అన్నారు. ఎన్ను కున్న వారందరికి తాలుకా కమిటి తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# డ్రగ్స్‌పై యువత విద్యార్థి దశనుంచే అవగాహన పెంచుకోవాలి

## – అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవ ర్యాలీ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుంఆ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సముదాయంలో డ్రగ్స్ నియంత్రణ ర్యాలీని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుఎతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థి దశ నుంచే యువత అవగాహన కల్పించాలన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాది జూన్ 26వ తేదీన జరుపుకుంటూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన ర్యాలీ చేపడుతున్నామన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం నుంచి బయటపడేందుకు అందుబాటులో ఉన్న నివారణ, సపోర్టు గురించి బాధితులకు తెలియజేయాలన్నారు. డ్రగ్స్ అత్యంత ప్రమాద కరమని కుటుంబ వ్యవస్థను నాశనం చేసే డ్రగ్స్ నిరోధానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన ర్యాలీలు , పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన


మాదకద్రవ్యాలకు బానిస కాకుండా అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి

కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రచారాల గురించి అనారోగ్య సమస్యల గురించి తెలియజేస్తున్నట్లు వివరించారు. 100రోజుల డ్రగ్స్ నియంత్రణ కార్యాచరణ అమలు చేసి నంద్యాల జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేసేందుకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ర్యాలీ మున్సిపల్ ఆఫీసు నుంచి ప్రారంభమై సంజీవనగర్ గేట్ మీదుగా చందన బ్రదర్స్, శ్రీనిధి సెంటర్, శ్రీనివాససెంటర్ వరకు కొనసాగిన ర్యాలీ మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి నినాదాలతో విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కల్పించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## – నారాయణాపురం వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నారాయణాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమవడంతో సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి విషజ్వరాలు ప్రబలే అవ కాశం అధికంగా ఉంటుందని ప్రజలు ఇంటి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బయట పెట్టె తొట్టిలో నీరు నిల్వ ఉండరాదని, ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలనే తెలిపారు. తాగు నీటిని వేడి చేసి, చల్లార్చి తాగాలని తెలిపారు. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ఓవర్‌హెడ్ ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు.


సిబ్బందికి సూచనలు ఇస్తున్న కిరణ్‌కుమార్

నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు వైద్య సేవలతో పాటు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చిన్న పిల్లలు పట్ల పలు జాగ్రత్తలు తీసుకొని ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# ఎంఇఓ జానకిరామ్ సేవలు అభినందనీయం

## – ఎంఇఓను సన్మానించిన డిపాల్ ఫాదర్ షిన్స్, ఫాదర్ వినీత్‌లు


ఎంఇఓ జానకీరామ్‌ను సన్మానిస్తున్న డిపాల్ పాఠశాల ఫాదర్ షిన్స్, ఫాదర్ వినీత్‌లు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంతో పాటు మండలంలోని పాఠశాలలకు ఎనలేని సేవలందించి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన మండల విద్యాధికారి జానకీరామ్ సేవలు అభినందనీయమని డిపాల్ ఉన్నత పాఠశాల ఫాదర్ షిన్సి, ఫాదర్ వినీత్‌లు అన్నారు. బుధవారం పట్టణంలోని చౌడేశ్వరి ఫంక్షన హాల్ నందు మండల విద్యాధికారి జానకీరామ్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఇఓ జానకీరామ్ పదవి విరమణ సందర్భంగా డిపాల్ ఉన్నత పాఠశాల ఫాదర్ షిన్స్, ఫాదర్ వినీత్‌లు ఎంఇఓ దంపతులను శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని అన్నారు. విధి నిర్వహణలో నిఖచ్చిగా అంకిత భావంతో పనిచేసి విద్యాభివృద్ధికి జానకీరామ్ ఎంతో కృషి చేశారని అన్నారు. మండలంలోని మారుమూల ప్రాంతాల్లోని పాఠశాలను సందర్శించి సమస్యలను పరిష్కరించడంతో పాటు పాఠశాలల నిర్వహణకు తోడ్పాటును అందించారని అన్నారు. విద్యాభివృద్ధికి ఎంఇఓ జానకీరామ్ చేసిన సేవలు అభినందనీయమని , తన శేష జీవితాన్ని కుటుంబంతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఆభగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపాల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నేడే మార్కెట్ వేలాలు

## – తెదేపా అధికారం – వైసీపీ కౌన్సిలర్ల మధ్య పోరు

## – ఎవ్వరు దక్కించుకుంటారనేది ఉత్కంఠ

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయలు, పశువులు, మాంసం, గొర్రెలకు సంబంధించి వేలాలపై మున్సిపాలిటీలో ఉత్కంఠ నెలకొంటుంది. నేడు నిర్వహించే బహిరంగ వేలాల్లో అధికార పార్టీ, వైసీపీ కౌన్సిల్‌లో ఉన్న వారు కైవాసం చేసుకుంటారనేది చర్చంశనీయంశంగా మారింది. మున్సిపల్ ఛైర్మన్‌గా వైసీపీ కోటి రూపాయల పైబడి వేసే వేలాల్లో తాము దక్కించుకోవాలన్న ప్రయత్నం మాత్రం ముమ్మరంగా చేస్తుంది. అదే కోణంలో కూటమి నేతలు కూడ అధికారం తమదేనంటూ వేలాలను దక్కించుకోవాలన్న ప్రయత్నం కూడ కొనసాగుతోంది. ఇందులోభాగంగానే ఝాన్సీలక్ష్మీబాయి కూరగాయల మార్కెట్‌కు గత ఏడాది 71లక్షలు, పశువుల సంత, మాంసందుకాణాలకుగాను 17లక్షల 80వేలు, గొర్రెల మాంసం దుకాణాలకుగాను 5.90లక్షలు వేలాలను నిర్వహించారు. అయితే ఈ ఏడాది గత ఏడాది కంటే 15శాతం పెంచి బహిరంగ వేలాలకు మున్సిపల్ కమీషనర్ రామచంద్ర పిలవడం జరిగింది. ఈ వేలాల్లో టెండర్లను దక్కించుకొని పై చేయి సాధిస్తారన్న చర్చ


మున్సిపల్ కార్యాలయం

కొనసాగుతుంది. లేకపోతే కౌన్సిలర్లు, అధికార పార్టీ నేతలు సిండికేట్‌గా ఏర్పడి పురపాలక సంఘానికి ఆదాయాన్ని గండి కొట్టి ఇరుపార్టీల నేతలు వేలాలను పంచుకుంటారేమోనన్న అనుమానాలు కూడ లేకపోలేదు. ఏది ఏమైనా టెండర్లు ఎవరు కైవసం చేసుకుంటారన్న సమాధానం కోసం గురువారం జరిగే బహిరంగా వేలాల్లో తే లిపోతుందని పూర ప్రజలు చెప్పుకుంటున్నారు. మరోవైపు కూటమి ఎమ్మెల్యే పార్థసారధి చాలా బహిరంగ సభల్లో ప్రజలకు ఏలాంటి అవినీతికి తావు ఇవ్వనని చెప్పిన మాటలను గుర్తు చేసుకుంటున్నారు. కూటమి నేతల సంపాదన మార్గం కోసం వైసీపీ కౌన్సిలర్లతో ఒప్పందం కుదుర్చుకొని టెండర్లను పంచుకోవడం జరుగుతుందా లేక మున్సిపాలిటీ ఆదాయానికి లక్ష్యంగా ముందుకు వెళ్లాల్సిందే అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తారా అనే ప్రశ్నలు పూర ప్రజల మదీలో ఉన్నాయి.

# ప్రజలకు సురక్షితమైన తాగునీరు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర ప్రజలకు సురక్షిత, స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే తమ ధ్యేయమని నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ అన్నారు. బుధవారం నగరంలోని పూలబజార్, స్వామిరెడ్డినగర్, లక్ష్మినగర్, శరీన్‌నగర్, గీతాముఖర్జీ నగర్‌లలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి తాగునీటిలో అవశేష క్లోరిన్‌ను కమిషనర్ పరీక్షించారు. అతిసార వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి నాణ్యతలను ప్రతిరోజూ పరీక్షించాలని, సరఫరాలో కలుషితానికి ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈలు శేషసాయి, షాకీర్, డీఈఈలు రవిప్రకాష్‌నాయుడు, నరేష్, ఏఈలు జనార్ధన్, భాను పాల్గొన్నారు.


తాగునీటిని పరీక్షిస్తున్న కమీషనర్

# నేడు సాంస్కృతిక, దేశభక్తి సహిత కళా ప్రదర్శన

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం 5.30గంటల నుంచి ఏకల్ అభియాన్ ఏకల్ గ్రామ సంఘఠన్ దక్షిణాంధ్ర సంభాగ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక మరియు దేశభక్తి సహిత కళా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సునిల్‌కుమార్, రమణమూర్తి, సుకుమార్, చంద్రశేఖర్, భానోజీరావు, అరుణమ్మ, రామలింగప్ప, డాక్టర్ ప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, విశిష్ట అతిధిగా మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ఉనంచి వచ్చే కళాకారులతో దేశభక్తిని పెంపొందింపచేసే సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద ప్రదర్శనలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

# బదిలీల్లో అవకతవకలపై ఫైళ్ళ పరిశీలన


కర్నూలు సమగ్ర శిక్ష కార్యాలయంలో ఫైళ్ళను పరిశీలిస్తున్న బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్** :కర్నూలు సమగ్ర శిక్ష కార్యాలయంలో ఐఈఆర్‌పీల బదిలీ విషయంలో తప్పులకు పాల్పడ్డారని ఆల్‌ఇన్‌వన్ కంప్యూటర్ 131 కొనుగోళ్ళ విషయంలో అవకతవకలు జరిగాయని అంతేకాకుండా ల్యాప్‌టాప్ ఆఫీసుల్లో లేకుండా చేశారనే అంశంలో వాటిని పరిశీలించడానికి సమాచర హక్కు చట్టం 2005 కింద కార్యాలయంలో రికార్డులను పరిశీలించడానికి దరఖాస్తు చేయడం జరిగిందని బీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్ తెలిపారు. ఈసందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఏపీసీ లేఖ మేరకు బుధవారం కర్నూలులోని ఫైళ్ళను పరిశీలించడం జరిగిందన్నారు. రూల్స్ ప్రకారం కాకుండా ప్రజా ప్రతినిధుల సిఫార్సుల లేఖల ఆధారంగా మూడు పర్యాయాలు బదిలీ చేసి సాధారణ వ్యక్తులకు అన్యాయం చేసినట్లు స్పష్టమైందన్నారు. ఈ విషయంలో ఎస్పీడీకి ఫిర్యాదు చేయగా వారు విచారణకు ఆదేశించారన్నారు. కాని అప్పటి డీఈఓ రంగారెడ్డి ఎలాంటి విచారణ చేయకుండానే ఫిర్యాదు చేసిన బీటీఎఫ్ వారికి గాని సమాచారం ఇవ్వకుండా ఒక తప్పుడు నివేదికను ఎస్పీడీకి సమర్పించి ఫైల్‌ను క్లోజ్ చేసి క్రిమినల్ చర్యలకు పాల్పడినట్లు తెలిపారు ఈవిషయంలో విశ్రాంత డీఈఓ రంగారెడ్డిపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## – డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

## – ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

**కౌతాళం, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యార్థులు దూరంగా ఉండాలని, వాటికి బానిసై విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి సూచించారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం కౌతాళంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ని డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చేయాలన్నదే లక్ష్యమని చెప్పారు. యువత ఎలాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడరాదని సూచించారు. విద్యార్థినీ, విద్యార్థులు తప్పకుండా మంచి క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యార్థి దశలో చిత్తశుద్ధితో కష్టపడితేనే భవిష్యత్‌లో ఉన్నతంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఇమ్మానుయేల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సప్లమెంటరీ ఫలితాలను బుధవారం విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ విడుదల చేశారు. ఈ ఫలితాల్లో కర్నూలు జిల్లా స్థాయిలో జనరల్ కేటగిరిలో మొత్తం 5,711మంది విద్యార్థులు హాజరుకాగా అందులో 2,327మంది విద్యార్థుల ఉత్తీర్ణతతో 41శాతం సాధించారు. ఒకేషనల్ కేటగిరిలో 706మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 278మంది విద్యార్తులు 39శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈసారి సప్లమెంటరీ పరీక్ష మూల్యాంకనం ఆన్‌లైన్ వ్యాలువేన్ ద్వారా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు.

సూర్య

గురువారం | 27 జూన్ 2024

## తపాలా జీవిత భీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి



మద్దూరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ అధికారులు

చాగలమర్రి, మేజర్ న్యూస్ : గ్రామీణ తపాలా జీవిత భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జిల్లా పోస్టల్ సూపరెండెంట్ శ్రీనివాస రావు తెలిపారు.మండలం లోని మద్దూరు గ్రామంలో పోస్టాఫీస్‌లలో లభించే పథకాలపై జిల్లా పోస్టల్ సూపరెండెంట్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా జీవిత భీమా 19సంవత్సరాల నుండి 55సంవత్సరాల వయస్సు లోపు గల పట్ట భద్రులకు,ఉద్యోగస్తులకు పోస్టల్ ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు.అలాగే 19 నుండి 65 సంవత్సరాల వయస్సు గల వారు సంవత్సరానికి రూ 329 కడితే రూ 5 లక్షలు, రూ 549 కడితే రూ 10 లక్షలు,రూ 750 కడితే 15 లక్షల ప్రమాద భీమా సౌకర్యం కలదన్నారు.పోస్టల్ శాఖలో గల సాదారణ పొదుపు ఖాతా,ఐదు సంవత్సరాల ఆర్‌డి,10 సంవత్సరాల లోపు బాలికలకు సుకన్య సమృద్ధి ఖాతా,పిపిఎస్ ఖాతా లాంటి పథకాలను కూడా గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమం లో పోస్ట్‌మాస్టర్ మనోజ్ కుమార్, ఆళ్ళగడ్డ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్,పోస్టల్ సిబ్బంది సాధిక్,భాస్కర్ రావు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## మందలూరు సచివాలయ సిబ్బందికి మెమో..

ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ : నియోజక వర్గం,రుద్రవరం మండలంలోని మందలూరులో విధులకు గైరాజరైనటు వంటి సచివాలయ సిబ్బందికి మెమో జారీ చేసినట్లు ఈవోపీ ఆర్‌డి శ్రీనివాస శర్మ తెలిపారు. బుధవారం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ జూన్ 1 నుంచి 26వ తేదీ వరకు హాజర పట్టికలో సంతకాలు చేయనటువంటి 4 గురు సచివాలయ సిబ్బందికి మెమో జారీ చేశామని వారు 3 రోజుల్లోగా మెమోకు తమ వివరణ ఇవ్వాలని హెచ్చరించినట్లు తెలిపారు. సచివాలయాలకు సక్రమంగా హాజరుకాని సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. మూమెంట్ రిజిస్టర్ తప్పనిసరిగా సిబ్బంది నిర్వహించాలన్నారు. హాజరు పట్టికలో తప్పనిసరిగా సంతకాలు చేయాలన్నారు.

## మేజర్ పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయండి


వినతి పత్రం అందజేస్తున్న గోనెగండ్ల మేజర్ సర్పంచ్

గోనెగండ్ల,మేజర్‌న్యూస్:మేజర్‌గ్రామపంచాయతీ గోనెగండ్లలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్య పరిష్కారానికి 15వ ఆర్థిక సంఘం ప్రతినిధులు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్ కోరారు. ఆర్థిక సంఘం ప్రతినిధులకు సమస్యలు వాటి పరిష్కారానికి కావాల్సిన నిధులకు సంబందించిన వినతిప్రతంను వారు అందజేశారు. బుధవారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం భవనం నందు ఉమ్మడి జిల్లాల జెడ్పీసీఈవో, డీపీవో, డీఎల్పీవో, ఎంపీడీవో, ఈవోఆర్డి, పంచాయతీ సర్పంచ్లు, కార్యదర్శుల సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశ అనంతరం ఆర్థిక సంఘం ప్రతినిధులను గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్ కలిశారు. గ్రామంలో నెలకొన్నతాగునీరు, సీసీరోడ్లు, డ్రైనేజి, వీదిదీపాలు, తదితర సమస్యలను వివరించి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని కోరారు. అందుకు స్పందించిన ప్రతినిధులు నిబంధలన విధంగా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## మాదకద్రవ్యాల అలవాటుతో జీవితాలు అధోగతి


విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ రామకృష్ణయ్య

గోనెగండ్ల, మేజర్ న్యూస్ : మారకద్రవ్యాలను వాడటం అలవాటు చేసుకుంటే వారి జీవితాలు అధోగతి పాలవుతాయని గోనెగండ్లసీఐరామకృష్ణయ్య అన్నారు. బుధవారం గోనెగండ్లలో మారక ద్రవ్య వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు మారక ద్రవ్యాల వలన కలిగే నష్టాలు, వాటిని వాడితే చట్టప్రకారం మాదకద్రవ్యాల చట్టాలు, మరియూ శిక్షలు గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు మారకద్రవ్యాల జోలికి వెళ్లకు ఒడా ఉండాలని తమ జీవితాలు నాశనం చేసుకోరాదని కోరారు. మారక ద్రవ్యాల సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెం 14500 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మార్పీఎస్ సాములు



పాములపాడు, మేజర్ న్యూస్ : నందికొట్కూరు నియోజకవర్గం లోని సమస్యలు మంత్రులు నారా లోకేష్ కొల్లు రవీంద్రలను కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కన్వీనర్ స్వాములు అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేసి అదే విధంగా సమస్యలు వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు స్వాములు చెప్పారు. స్వాములు వెంట రాజు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నైపుణ్యాలను మెరగుపరుచుకొని పతకాలు సాధించడం హర్షణీయం


క్రీడాకారులను అభినందిస్తున్న కేఈ ప్రభాకర్

కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్: స్కేటింగ్ క్రీడాకారులు నైపుణ్యాలను మెరుగుపరచుకొని రాష్ట్రస్థాయి జోనల్ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం జిల్లాకే గర్వకారణమని మాజీ మంత్రి, జిల్లా ఒలంపిక్ సంఘం చైర్మన్ కేఈ ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా స్కేటింగ్ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్కేటింగ్‌రింక్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ 23ఏళ్ల క్రితం స్కేటింగ్ రింక్‌ను కర్నూలులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్కేటింగ్ రింక్ ను మరింత పెద్దదిగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షుడు జగదీష్‌కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ క్రీడాకారులు, క్రమశిక్షణ, అంకితభావంతో ప్రతిరోజూ సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం మాజీ అధ్యక్షుడు విజయ్‌కుమార్, సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా స్కేటింగ్‌సంఘం అధ్యక్షుడు సుధాకర్‌బాబు, ఉపాధ్యక్షుడు సునిల్‌కుమార్, కోశాధికారి అబుబాకర్, క్రీడా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యకు తొలిమెట్టు అంగన్వాడీలే..



డోన్ రూరల్ మేజర్ న్యూస్ : విద్యార్థుల ప్రాథమిక విద్యకు తొలిమెట్టు అంగన్వాడీలే అని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎద్దుపెంట గ్రామంలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా అంగన్వాడి పిల్లలను పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో ఒకటో తరగతిలో చేర్పించడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ చేతుల మీదగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సూపర్వైజర్లు తిప్పమ్మ, రాధమ్మ ,కొత్తకోట సెక్టర్ అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

## అప్పు వసూలు చేయకపోతే జీతాలు నిలిపివేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం అంబమ్మ, ఏరియా కో ఆర్డినేటర్ దేగలయ్య

జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం ఎపిఎం అంబమ్మ ఆధ్వర్యంలో గ్రామ సంఘం బుక్ కీపర్స్‌కు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏరియా కో ఆర్డినేటర్ దేగలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో పనులు సక్రమంగా నిర్వహించాలని, మొబైల్ బుకీపింగ్ 20వ తేదీలోపల నిర్వహించాలని, గ్రామ సంఘం సమావేశాలు నెలకు రెండు సార్లు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ సబ్ ప్లాన్ అప్పులు రికవరి చేయాలని, అప్పులు వసూలు చేయకపోతే విఓఎలకు జీతాలు నిలిపి వేస్తామని దేగలయ్య అన్నారు. 90 శాతం రికవరి జరగాలని బుక్ కీపర్లకు ఆదేశించారు. గ్రామాల్లో విస్తరిస్తున్న డయేరియా, వైరల్ ఫీవర్‌పై పొదుపు లక్ష్మి సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని సిసి గాంధీ బుక్ కీపర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిలు నాగేశ్వరరావు, నాయక్, జైపాల్, నాగన్న, జయలక్ష్మి, అకౌంటెంట్ రమేష్, ఆయా గ్రామాల బుక్ కీపర్లు పాల్గొన్నారు.

## 6 నుంచి 9వ తరగతిలకు మిగిలిన సీట్లకు ధరఖాస్తు చేసుకోండి

జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : పగిడ్యాల మండలంలోని డా. బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు పాఠశాలలో మిగిలిన సీట్లకు భర్తీ కొరకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ వెంకట రమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ పగిడ్యాల మండలం అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఈ నెల 29వ తేదీన పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. 6తరగతి ఎస్సీ -1, బిసి -1, 7వ తరగతి ఎస్సీ -1, 8వ తరగతి ఎస్టీ -2, 9వ తరగతి ఎస్సీ -1 ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు విద్యార్థి ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, రెండు ఫోటోలు తెచ్చి 28వ తేదీలోపు పాఠశాలలో రిజిస్టర్ చేసుకోవాలని ఆమెతెలిపారు. ఈ నెల 29వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని, అందులో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా వారికి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు.

## నల్లమల అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష – గ్రామాల్లో దండోరా వేయించాలి**


అటవీ శాఖ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు

నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ : మహానంది అటవీ పరిసర ప్రాంతాలలో చిరుతపులి సంచారంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. మహానంది అటవీ పరిసర ప్రాంతాల లో చిరుతపులి సంచారం జాగ్రత్తలపై జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, నంద్యాల డిఎఫ్ఓ శివశంకర్‌రెడ్డితో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ నంద్యాల జిల్లా సరిహద్దులోని నల్లమల అటవీ పరిసరాల్లో ఉన్న గ్రామాల సమీపాల్లో చిరుతపులి సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న సందర్భంగా మహానంది, శిరివెళ్ల, రుద్రవరం మండలాల్లోని అన్ని గ్రామాల్లో మూడు రోజుల పాటు దండోరా వేయించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల తహశీల్దార్లను ఆదేశించారు. గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ పరిసర ప్రాంతాలలోనికి ప్రజలు ఎవరిని అనుమించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల కాలంలోనే చిరుతపులి దాడికి నలుగురు వ్యక్తులు గాయపడినట్లు వెల్లడైన నేపథ్యంలో అటవీ చెక్‌పోస్టల వద్ద విధుల్లో ఉన్న ఉద్యోగులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ పులుల సంచారంపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ సూచించారు. పచ్చర్ల సమీపంలో చిరుతపులిని పట్టుకునేందుకు సీసీ కెమెరాలతో పాటు బోన్ కూడా ఏర్పాటు చేశామని అటవీ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల

## గడువు పెంచండి

నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2 మెయిన్స్ పరీక్ష గడువును పెంచాలంటూ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మధుశేఖర్ ఒక ప్రకటనలో కోరారు. పరీక్షలకు మరికొంత సమయం కేటాయించాలన్నారు. జులై 28 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారన్నారు. సిలబస్ ఎక్కువగా ఉండటం వల్ల నిరుద్యోగులు సమయభావం తక్కువగా ఉండటం వల్ల ఉత్తీర్ణత శాతం తగ్గే అవకాశం ఉందన్నారు. మరో రెండు నెలలు వాయిదా వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హరిబాబు, ఉపాధ్యక్షులు శివ, నాయకులు సాయికృష్ణ, సందీప్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు



మాట్లాడుతున్న అనంత విద్యా సంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** యువత మాదక ద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి అన్నారు. పట్టణంలోని అనంత జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆళ్లగడ్డ సెబ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జిలాని భాషాతో కలిసి కళాశాల లోని విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనంత రామ సుబ్బారెడ్డి, జిలాన్ భాషలు మాట్లాడుతూ నేడు ఎంతో మంది విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలు అవుతూ తమ యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. చదువుకుంటున్న విద్యార్థులు కాబట్టిమీ గ్రామాలలో, మీ పట్టణాలలో మీరు మీ స్నేహితులకు మాదకద్రవ్యాలకు బానిసలు కావడంవల్ల తమ జీవితాలను తామే స్వయంగా నాశనం చేసుకున్నట్టు అవుతుందని అవగాహన కలగజేయాలన్నారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

**వైపిపిఎంకళాశాలలో :** అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా వైపి పి ఎం జూనియర్ కళాశాల, ప్రజ్ఞ జూనియర్ కళాశాల, కె. విసుబ్బారెడ్డి జూనియర్‌కళాశాల విద్యార్థిని విద్యార్థులచే పట్టణ ఎస్సై వెంకటరెడ్డి, అధ్యాపకులతో కలిసి వైపిపిఎం కాలేజీ ఆవరణములోసమావేశం ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే ష్టాలపై అవగాహన కల్పించారువిద్యార్థుల చేత ప్రభుత్వ కళాశాల నుండి నాలుగు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించారు.

# మాదక ద్రవ్యాలకు విద్యార్థినీ, విద్యార్థులు దూరంగా ఉండాలి

**వెల్దుర్తి సర్కిల్ సీఐ శ్రీ బి.వి. మధుసూధన్ రావు, ఫ్యాక్షన్ జోన్ సీఐ శ్రీ జయన్న**



**వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలకు విద్యార్థిని విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలని వెల్దుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ బేబీ మధుసూదన్ రావు, ఫ్యాక్షన్ జోన్ సీఐ జయన్న అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల గురించి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి మరియు పోలీస్ చట్టం గురించి అవగాహన విద్యార్థినీ విద్యార్థులతో పాటు యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లకుండా చదువుపై శ్రద్ధ వహించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా సమాజంలో మంచి పౌరులుగా గుర్తింపు తెచ్చుకోవాలని విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పోలీస్ సిబ్బంది మరియు కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తుతో జీవితం అంధకారం-రూరల్ సీఐ హనుమంత నాయక్



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటేనే జీవితంలో ఉన్నతమైన స్థానాన్ని దక్కించుకుంటారని లేకుంటే జీవితాలను అంధకారం చేసుకుంటారని ఆళ్ళగడ్డ రూరల్ సీఐ హనుమంత నాయక్ తెలిపారు. బుధవారం చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులతో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పాఠశాల నుండి న్యూబిల్డింగ్స్, పెద్దమ కానం మీదుగా గాంధీ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్ద న్నారు. డ్రగ్స్ వినియోగం సమాజంలో పెద్ద సమస్యగా మారిందని, ముఖ్యంగా యువత వాటి భారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రమణయ్య, హెచ్ఎం కోటయ్య, జిఎంఎస్‌కె ప్రసన్న, పిఈటి భారతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫరూక్ షిబ్లీని కలిసిన ఆదోని మైనారిటీ నాయకులు

- సెక్యూలర్‌కు మారు పేరైన చంద్రబాబు పాలనలో ముస్లింల ఆత్మగౌరవానికి పెద్దపీట
- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆదోని పట్టణ అధ్యక్షుడు హసేన్ అహ్మద్



ఫరూక్ షిబ్లీని కలిసిన ఆదోని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు

**ఆదోనిటౌన్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ముఖ్యంగా మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. టిడిపి, జనసేన, బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపులో ప్రధాన భూమిక పోషించిన రాష్ట్ర మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీని బుధవారం ఆదోనికిచెందిన మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆదోని పట్టణ అధ్యక్షుడు హసేన్ అహ్మద్, ఉపాధ్యక్షుడు అభిద్ హుస్సేన్, లీగల్ సెల్ అడ్వకేట్ చాంద్ బాషాలు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అల్ హజ్ ఫరూక్ షిబ్లీకి శుభాకాంక్షలు తెలియజేసి ఆయనను ఘనంగా సత్కరించినట్లు హసేన్ అహ్మద్ ఓ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. కర్నూలు, ఆదోని ప్రాంత ముస్లిం, మైనారిటీల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అయితే గతంలో టీడీపీ, బీజేపీతో పొత్తులో ఉన్న 5 ఏళ్లలో కూడా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధిని ఎక్కడా విస్మరించలేదని ఆయన గుర్తు చేశారు. సెక్యూలర్‌కు మారు పేరుగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలనలో ముస్లింల ఆత్మ గౌరవానికి పెద్దపీట వేస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ముస్లిం, మైనార్టీల హక్కుల సాధన, అభివృద్ధే లక్ష్యంగా కలిసి పని చేస్తామని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆదోని పట్టణ అధ్యక్షుడు హసేన్ అహ్మద్ స్పష్టం చేశారు.

# స్కాలర్ షిప్‌కు విద్యార్థులు ఎంపిక హర్షణీయం



**పాములపాడు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు గతంలో ఎప్పుడూ లేని విధంగా అత్యధికంగా పద మూడు మంది స్కాలర్ షిప్‌కు ఎంపికవడం అభినందనీయమని ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర అన్నారు. పాఠశాల ఆవరణంలో స్కాలర్షిప్లు సాధించిన విద్యార్థుల అభినందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల నుండి ఎ. జయంత్ ఆచారి, వి. శ్రీ వేదన్, బి రాము గౌడ్, ఎ. జయ భాస్కర్, ఏ. మణికంఠ, వి. జగదీ శ్వర్, సి. మహేశ్, బి. వస్మితా బాయి, కె. నిస్సి, ఎమ్. జ్యోతిక, కె. జయశ్రీ, సి. మేఘన, డి. సుజాత స్కాలర్షిప్‌కు ఎంపికయ్యారని తెలిపారు. వీరంతా పాఠశాలకు భవిష్యత్తులోనూ మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఇంతటి గొప్ప ఫలితాలను సాధింపజేసిన అధ్యాపక బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. వత్సల, బి. నాగమల్లయ్య, అలిశెట్టి మధు, సాయి క్రిష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేయాలి ..

**డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి**



**డోన్ మేజర్ న్యూస్:** పట్టణంలో రైల్వే గేట్ల కారణంగా నెలకొన్న తీవ్రమైన ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించే దిశగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో రైల్వే, ఆర్ అండ్ బి అధికారులతో ఎమ్మెల్యే కోట్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రైల్వే గేట్ల ప్రాంతంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఆర్‌అండ్‌బి రైల్వే అధికారులను కోట్ల ఆదేశించారు. అదేవిధంగా పట్టణంలోని పాత పేట రైల్వే గేట్ ప్రాంతంలో గతంలో మంజూరైన రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించక పోవడంపై రైల్వే అధికారులపై కోట్ల ప్రశ్నల వర్షం కురిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు . శాఖ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తాము ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# డీలర్లను తొలగించవద్దు.. బైరెడ్డి శబరి వర్గం



**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మరియు ఎంఈఓ కార్యాలయంలో ఎంపీ బైరెడ్డి శబరి వర్గం చెందిన మిడుతూరు మండలటిడిపి నాయకులు నాయకులు సీనియర్ అసిస్టెంట్ భూపాల్ రెడ్డికి రేషన్ డీలర్లను తాత్కాలికంగా తొలగించవద్దని వినతిపత్రం సమర్పించారు అనంతరము తలముడిపి సీనియర్ నాయకుడు వంగాల సీతారామరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ ఒక వర్గంవారు డీలర్లను రాజీనామాలు చేయాలనిబెదిరింపులకు గురి చేస్తున్నారు. అని ఫిర్యాదు రావడంతో ఎంపీ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు ఈ వినతి పత్రం సమర్పించామని అంతవరకు తాత్కాలి కంగా మండలంలోనిరేషన్ డీలర్లను మరియు వంట యేజన్సి వారిని స్కావెంజర్స్‌ను మార్చవద్దని సీనియర్ అసిస్టెంట్, ఎంఈఓలకువినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో బన్నూరుశ్రీనివాస్ రెడ్డి నాగలుటి గోకారి తువ్వాఅయ్యప్ప రెడ్డి రామకృష్ణారెడ్డి , పైపాలెం నాగేశ్వరరావు, రొశన్న ,కాలరమేష్, రఫీ, ఎం. దేవ మద్దిలేటి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మలేరియా పై అవగాహన ర్యాలీ

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** మలేరియా వ్యతిరేక మాస ఉత్సవాలు భాగంగా ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కోట కందుకూరు గ్రామంలో బుధవారంర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ సబ్ యూనిట్ అధికారి వై శివ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిబద్ధతతో పాటించవలెనని ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పనికిరాని ప్లాస్టిక్ వస్తువులు వాడి పారేసిన టైర్లు, టెంకాయ బొండాలు, పూల కుండీలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడగలరని ఈ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కీటక జనిత వ్యాధులైన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా నుండి బారిన పడకుండా సురక్షితంగా ఉండవచ్చు నన్నారు. రాత్రి నిద్రించే సమయంలో దోమతెరలు వాడవలేనని శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండే లేత రంగు దుస్తులు ధరించవలెను తెలియజేశారు ప్రజలలో అవగాహన కల్పించి కరపత్రాలు పంచడం జరిగినది. కోట కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పిల్లలకు కీటక జనిత వ్యాధులు పైన అవగాహన కార్యక్రమం కల్పించి దోమల అభివృద్ధి చెందకుండా తీసుకొనవలసిన జాగ్రత్తలు గురించి మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల మరియు అధ్యాపక బృందం, పంచాయతీ అధికారి వి. రామకృష్ణ , సచివాలయం ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# 'క్యాష్' శేఖర్

## – రిజిస్ట్రార్ కార్యాలయంలో పనికో రేటు కట్టిన వైనం
## – డాక్యుమెంట్ సవరణకు 5 వేలు వసూళ్లు
## – పాత్రికేయులు ముందు బోరుమన్న బాధితులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని సబ్‌రిజిష్టర్ రాజశేఖర్ పేరు క్యాష్ శేఖర్‌గా పిలువచ్చుండోయ్... అయ్య గారి అవినీతి అంతా ఇంతా కాదు. స్థలాలు, భూములు, ఇండ్లు క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ల కోసం సబ్ రిజిష్టర్ కార్యాలయానికి రోజు వందల మంది వస్తుంటారు. పత్రాలు ఒప్పుకుంటే ఒకరేటు... తప్పులుంటే మరో రేటు ప్రకారం వసూళ్లు చేస్తుంటారు సుమీ. కార్యాలయంలో పనిచేసే అటెండర్ నుండి సబ్ రిజిష్టర్ వరకు ఈ అవినీతి దందాలో భాగస్వామ్యమేనని బాధితులు బహిరంగంగానే చెప్పుకుంటారు. ఈ కార్యాలయ అక్రమ వసూళ్ల దందాకు మధ్య వర్తులు ఎవరు ఉండరండోయ్ అంతా సబ్ రిజిష్టర్ రాజశేఖర్ కన్నుసన్నల్లో నడుస్తుందని డాక్యుమెంట్ రైటర్లు, క్రయ, విక్రయదారులు గుసగుసలాడుకోవడం కొనమెరుపు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయానికి అక్రమ వసూళ్లు కింద దాదాపు లక్షల్లో వస్తుందని వినికిడి. ఈ మొత్తాన్ని భాగాలుగా చేసుకొని ఎవరికివారు పంచుకుంటారు. ముందుగా క్రయ విక్రయదారులపై సబ్‌రిజిష్టర్‌తోపాటు ఇతర సిబ్బంది కన్నెర్ర చేయడం తరువాత వారిని దారిలోకి తెచ్చుకొని దందాలకు పాల్పడుతున్నారు. గత కొంత కాలంగా సబ్ రిజిష్టర్ రాజశేఖర్‌పై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతోపాటు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారేగాని చర్యలు తీసుకోవడంలో మాత్రం వెనుకంజ వేస్తున్నారు. దీని వెనుక


సబ్ రిజిష్టర్ కార్యాలయం

ఒత్తిడిలు ఉన్నాయా.... లేక అవినీతి సొమ్ములో పైస్థాయి అధికారులు దాసోహమయ్యారనేది ప్రశ్నార్థకంగా మారింది.

**డబ్బులు ఇస్తేగాని సవరణ చేయలేదు...**
**చిట్టెమ్మ, ఆదోని**

నేను రామకృష్ణ వద్ద నుంచి వైఎస్సార్ కాలనీలో ప్లాట్ కొనుగోలు చేశాను. రిజిష్టర్ కోసం సబ్ రిజిష్టర్ కార్యాలయానికి వెళ్లాను. అందులో తప్పు ఒప్పులను సవరించి రిజిష్టర్ చేయాలని రిజిష్టర్‌ను కోరాను. డబ్బులు ఇస్తేగాని సవ రణ చేయనని చెప్పడంతో 5వేలు లంచం ఇచ్చి రిజిష్టర్ చేయించుకున్నాను. అందకు సంబంధించిన డాక్యుమెంట్ నెం. 19749/2024, 19722/2023ల ప్లాటు రిజిష్టర్‌కు వెళ్లాను.



**అధికారులు నిద్రపోతున్నారా...**
**– అజయ్ బాబు, ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షులు**

ఇన్ని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సబ్ రిజిష్టర్ రాజశేఖర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. నిద్రమత్తులో మాని సమగ్రంగా విచారణ చేసి సబ్ రిజిష్టర్‌పై చర్యలు తీసుకోకపోతే ఏఐటీయుసీ ఆధ్వర్యంలో జిల్లా రిజిష్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.

శివారు కాలనీలలో

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేయండి

## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**డోన్, మేజర్ న్యూస్ :** శివారు కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ కమిషనర్ జయరామ్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ,తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు ఎప్పటికప్పుడు ఆయా వార్డులలో పర్యటించి సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ రూపొందించాలని ఆయన ఆదేశించారు .అదేవిధంగా వాటర్ గ్రిడ్ పథకం ద్వారా గోరుకల్లు రిజర్వాయర్ నుంచి డోన్ నియోజకవర్గానికి త్రాగునీరు అందించే పనులు జనవరి నాటికి వందశాతం పూర్తవుతాయని తెలిపారు. ప్రతినెల వాటర్ గ్రిడ్ పనులను పర్యవేక్షించి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.డోన్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అధికారులందరూ తనతో సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ చైర్మన్లు కోట్రికె హరి కిషన్ ,జాకీర్ హుస్సేన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితం నాశనం

## – అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు


ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నాగరాజు, సెబ్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్‌బాబు అన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు బుధవారం పోలీసులు అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. నగరంలోని కంట్రోల్ రూమ్‌నుంచి కొండారెడ్డిబురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ అందరూ మానవహారంగా ఏర్పడి విద్యార్థులు, పౌరులతో ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ నిర్మూలనతో ప్రజలు తమ వంతు సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ విజయశేఖర్, సెబ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద్‌కుమార్, ట్రాఫిక్ సీఐ గౌతమి, వన్‌టౌన్ సీఐ పవన్‌కుమార్, తాలూకా సీఐ శ్రీధర్, సెబ్ సీఐ రాజేందరప్రసాద్, డీటీఎఫ్ సీఐ నరసనాయుడు పాల్గొన్నారు.

జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

# ఊరు పేరు భైరవకోన

## – ఈ ఆదివారం సాయంత్రం 5.30గంటలకు



లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** జీ తెలుగు ఈ ఆదివారం మరో సూపర్‌హిట్ హారర్ థ్రిల్లర్‌తో మీ ముందుకు రాబోతోంది. ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచర్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30 ఆదివారం సాయంత్రం 5.30గంటలు మీ జీతెలుగులో ప్రదర్శన కానుంది. ఊరు పేరు భైరవ కోన సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది. బసవ(సందీప్‌కిషన్) తన స్నేహితుడు జాన్(వైవాహర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు. అయితే ఈ ఇద్దరితోపాటు గీత(కావ్యథాపర్) కూడా ఆ ఊళ్లోకి వస్తుంది. ఇంతకీ ఆ భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటీ? అక్కడ కనిపించే మనుషులు ఎవరు? గరుడపురాణంలో కనబడకుండా పోయిన నాలుగు పేజీలకు భైరవకోనకి ఉన్న సంబంధం ఏంటీ? అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే..!

గ్రామ పంచాయతీల

# బలోపేతమే లక్ష్యంగా పని చేయాలి

- 5వ ఆర్థిక సంఘం కమిషన్ సభ్యులు
- పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల బలోపేతమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులు పని చేయాల్సిన అవసరం ఉందని 5వ ఆర్థిక సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. బుధవారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ



మందిరంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రతి మండలం నుంచి ఎంపీడీవో, ఈవోఆర్డి, సెలెక్ట్ కాబడిన పంచాయతీ అధికారులు సర్పంచులతో కమిషన్ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు. జడ్పీ సీఈఓ జి. నాసర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 5వ ఆర్థిక సంఘం ప్రతినిధులు రమణారెడ్డి, పద్మారావు, ప్రసాద్ రావు, కృపావరము, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, కర్నూలు నంద్యాల జిల్లాల డిపిఓ లు నాగరాజు నాయుడు, మంజుల వాణి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని, కాబట్టి గ్రామ పంచాయతీల అభివృద్ధికి పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ హక్కులు మరియు బాధ్యతలను గుర్తు చేశారు. అంతేకాక పంచాయతీల అభివృద్ధికి పంచాయతీ అధికారులు ఎటువంటి పనులు చేస్తున్నారు, ఆదాయం ఎలా సమకూరుస్తున్నారని దానిపై ఆరా తీశారు. గ్రామపంచాయతీలో ప్రథమ కర్తవ్యంగా రోడ్లు, తాగు నీరు, పారిశుద్ధ్యము, స్ట్రీట్ లైట్లు, స్మశాన వాటికల అభివృద్ధి చేసి ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇందుకు పంచాయతీలు ఇంటి పన్నులే ప్రధాన ఆదాయమునగా చెప్పారు. పనులను కూడా ఏ విధంగా వసూలు చేస్తున్నారు, ఏ పద్ధతి ప్రకారం వసూలు చేసినారు కమిషన్ సభ్యులు ఆరా తీశారు. ఇంటి పనులు రెండు విధాలుగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకటి ప్రత్యక్ష ఇంటి పన్ను, మేజర్ పంచాయతీల్లో



కమర్షియల్ వసూలు చేసినట్లు తెలిపారు.

**గలమెత్తిన సర్పంచులు:**

ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు తమ గళాన్ని ఆర్థిక సంఘం ప్రతినిధులతో వినిపించారు. తాము గ్రామ ప్రథమ పౌరులుగా ఎన్నుకోబ డినామే కానీ తమకు తగినంత విలువ గానీ ఆర్థిక నిధులు కానీ లేక సతమత అవుతున్నామని వాపోయారు. విద్యుత్ బగాయిలకే పంచాయతీ నిధులు సరిపోతున్నా యని అభివృద్ధి చేయడం సాధ్యం కావడం లేదని తెలిపారు. గ్రామాల అభివృద్ధి చేయనప్పుడు పన్నులు ఎందుకు కట్టాలని చాలా మంది ప్రజలు ప్రశ్నిస్తున్నట్లు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. సమయాలకు నిధులు పంచాయతీలకు సమకూరడం లేదన్నారు. స్టాంప్ డ్యూటీ గ్రామపంచాయతీలకు సమకూరడం లేదని తెలిపారు. కరెంట్ బిల్లును ప్రభుత్వం భరించాలని కోరారు. పక్క రాష్ట్రాల్లో గా గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ పారిశుధ్య నిర్వహణకు ఇవ్వాలని కోరారు.

**జనాభాకు అనుగుణంగా మిగిలి పెంచాల్సిన అవసరం ఉంది**
**జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ జనాభా పెరుగుదలకు అనుగుణంగా మండల పరిషత్ జిల్లా పరిషత్తులకు నిధులు పెంచాల్సిన అవసరం కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికి 2011 జనాభా లెక్కల ప్రకారం నిధులు విడుదల చేస్తున్నారని, 2021 లెక్కల ప్రకారం అయినా ఇస్తే బాగుంటుందని కోరారు.



మండల పరిషత్తులకు 30 లక్షల నుంచి 50 లక్షల కి, జిల్లా పరిషత్కు 50 లక్షలు నుంచి నోటి రూపాయల వరకు ఎదురు విడుదల చేయాల్సిన అవసరం ఉందని కోరారు. పంచాయతీల ఆదాయం ఉర్దూ చేసుకున్నందుకు స్టాంప్ డ్యూటీని పంచాయతీలకు చెల్లించాలని కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రమణారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ అభివృద్ధికి తమ విలువైన సూచనలను సలహాలను రాతపూర్వకంగా తమకు ఇస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.